# జీవన మకరందం

- మనిషిని సృష్టించిన మహానుభావుడు తనని తను ఎక్కువ అంచనా వేసుకున్నాడు!
- తెలివితక్కువ వానికి గంభీరత గొప్ప ముసుగు!
- ఈ ప్రపంచంలో కనిపించేదంతా మార్మికమైనదే - భ్రమ మాత్రమే - నువ్వు లేకపోతే ఈ ప్రపంచం లేదు!
- ఎదుటివాడు క్రమశిక్షణతో వుండాలని ఆశిస్తాం!
- జీవితం అంటే ఆశ - నిరీక్షణ - జీవించటం ఒక అవకాశం - ఒక పరిధి.
- ఆధునిక కాలంలో అజ్ఞానం - జుగుప్స - అవిద్య - దుర్మార్గం ఇవే మనిషికి సర్వ హక్కులు కలిగిస్తున్నాయి - ఈ అదృష్టం నైతికంగా బ్రతికిన అతని పూర్వీకులకు లేదు.
- ఈ రోజుల్లో అజ్ఞానానికి మించిన ఆనందం - అవిద్యకు మించిన అధికారం ఎవ్వరికుంటుంది?
- ఆయన చాలా మర్యాదస్తుడు - పాపం ఇంతవరకూ ఆయన గురించి ఎవ్వరికీ తెలియదు!
- పాపి చిరాయువు అంటారు. అవును పాపమే అశ్వద్ధామ!
- మన జీవితాలన్నీ బందిఖానాలే - రాళ్లూ, రాళ్ల గోడలు, ఇనపరాడ్ల కిటికీల కంటే గట్టిదీ బందిఖానా - మీరు ఒప్పుకున్నా - ఒప్పుకోకపోయినా.
- నేను సంక్షోభంలో వున్నపుడు - 'తెలిసిన' వాళ్లను సంప్రదిస్తాను.
- నా మొదటి పుస్తకం మూడు ప్రతులే వేశాను. ఒకటి నాకు, రెండు గ్రంథాలయానికి - మూడు స్వర్గానికి. రెండోది సందేహంగానే మిగిలిపోయింది!
- వ్యక్తులను పరిశీలిస్తేనే జీవితంలో మార్మికత తెలియవస్తుంది.
- యువత మాత్రమే విమర్శను తీసుకోగలదు - వారు జీవితాన్ని యధాతథంగా చూస్తారు!



- చాలా చిన్న విషయాలను జీవితం చివరి వరకూ నేర్చుకోలేము!
- వ్యక్తి జీవించేది ఈ ప్రపంచంలో, వెలుగు నీడల మాయ తెరల్లోనే!
- అన్ని రకాల కళాఖండాలను నిష్పక్షపాతంగా మెచ్చుకోగలిగేది వేలంపాట వేసేవాడే!
- చాలామంది రచయితలు సాహిత్యమంటే వాళ్లు రాసే చిన్న చిన్న కథలనే అనుకుంటారు - అందుకనే తాము ప్రముఖులమనే భ్రమలో ఉంటారు.
- ఈరోజుల్లో విషాదమేమంటే - పనికిరాని సమాచారమే వుండదు! పత్రికలన్నీ దుర్వార్తలమీదే బ్రతుకుతున్నాయి.
- నైతికత అంటే కళలాగానే ఎక్కడో ఒకచోట లక్ష్మణరేఖ వుంటుంది.
- భ్రమ, భ్రాంతులే - అన్ని సుఖాలకు నాంది!

**- ఆస్కార్ వైల్డ్**